క్లుప్తంగా

ఉపాధి హామీ పనులకు ప్రణాళిక సిద్ధం చేయాలి

ఆత్మకూరు(ఎం): మండలంలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఎంపీడీఓ రాములు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఈజీఎస్ గ్రామ సభలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఏపీఓ బి. రమేష్ పాల్గొన్నారు.

చీమలకొండూర్‌లో న్యాయ చైతన్య సదస్సు

భువనగిరి క్రైమ్ : మండలంలోని చీమలకొండూర్ గ్రామంలో బిజ్జల లక్ష్మయ్య ఫౌండేషన్ వయోవృద్ధుల ఆశ్రమంలో బుధవారం జిల్లా న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సలహా కేంద్రం డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.శంకర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంరక్షణకు ప్రత్యేక చట్టం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు బిజ్జల వెంకటేశ్వర్లు, బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సైకిళ్లు బహూకరణ



సైకిళ్లు బహూకరిస్తున్న దాతలు

భువనగిరి రూరల్ : మండలంలోని బండ సోమారం గ్రామ జెడ్పీ హెచ్‌ఎస్‌లో చదువుతున్న గౌస్‌నగర్ ఐదుగురు విద్యార్థులకు బుధవారం మాజీ సర్పంచ్ కాటిక జంగయ్య, నానెం కృష్ణ గౌడ్‌లు సైకిళ్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురంలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

రామన్నపేట : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వ విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం దుబ్బాక గ్రామంలో జరిగిన సీపీఎం గ్రామ మహా సభలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా గుండాల ప్రసాద్, సహాయ కార్యదర్శిగా కంబాలపల్లి మత్స్యగిరిని ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, మామిడి వెంకట్‌రెడ్డి, గొరిగె సోములు, మేడి గణేష్, గుండాల భిక్షం, సుందర్, భిక్షంరెడ్డి, నర్సింహ, నరేష్, మహేష్, ఉదయ్‌కుమార్, శ్రీశైలం, మత్స్యగిరి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

భువనగిరి : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని తైక్వాండో అసోసియేషన్ జిల్లా సెక్రటరీ శ్రీకాంత్ అన్నారు. బుధవారం పట్టణంలోని జీనియస్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడ్ టెస్టులు నిర్వహించారు. అనంతరం బెల్ట్‌గ్రేడ్‌టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన వారికి బెల్ట్‌లను అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి ఓరుగంటి రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట: మండలకేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం నల్లగొండలోని చారుమతి చైల్డ్‌కేర్ అనాథాశ్రమ పిల్లలకు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ప్రతినిధి ఎర్ర వెంకటేష్, ట్రస్ట్ ఇన్‌చార్జ్ నాగసేనా రెడ్డి, రాంరెడ్డి, శ్రీను, రాజేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గుండాల : మండలంలోని వెల్మజాల గ్రామానికి చెందిన కొమ్మగల్ల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుమారుడు కొమ్మగల్ల కుమార్ స్నేహితులు బుధవారం రూ.14,500 ఆర్థికసాయాన్ని అందజేశారు.

చర్య తీసుకోవాలని వినతి

బొమ్మలరామారం : నిబంధనలు పాటించని స్టోన్ క్రషర్ యజమానులపై చర్య తీసుకోవాలని కోరుతూ ప్రజా పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సీస శ్రీనివాస్, మైలారం జంగయ్య ఆధ్వర్యంలో బుధవారం ఎస్‌ఐ శ్రీశైలంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వట్టిపల్లి సుదర్శన్, బాల్‌రాజ్, నర్సింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంబరంగా బతుకమ్మ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఎంగిలిపువ్వు బతుకమ్మను మహిళలు తీరొక్క పూలతో పేర్చి ఆలయాల్లో, ప్రధాన కూడళ్లో ఒకచోట చేర్చారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడి పాడి సందడి చేశారు. అనంతరం చెరువుల్లో, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : ఆర్బీనగర్‌లో బతుకమ్మ వద్ద కోలాటం ఆడుతున్న మహిళలు



భూదాన్‌పోచంపల్లి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



యాదగిరిగుట్ట రూరల్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రామన్నపేట : వెల్లంకిలో ..



సంస్థాన్ నారాయణపురంలో ..



భువనగిరి : ఇందిరమ్మ కాలనీలో..



యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



భువనగిరి రూరల్ : బస్వాపురంలో..



గుండాల : బతుకమ్మలను ఎత్తుకుని వస్తున్న మహిళలు



ఆలేరురూరల్ : మంతపురిలో..



ఆత్మకూరు(ఎం) : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



భువనగిరి : ప్రగతినగర్‌లో..



బీబీనగర్ : బతుకమ్మలను తీసుకుని వస్తున్న మహిళలు



బీబీనగర్ గ్రామ పంచాయతీలో బతుకమ్మను పేర్చుతున్న టీవీయాంకర్ శివజ్యోతి



బొమ్మలరామారంలో..



చౌటుప్పల్ : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



భూదాన్‌పోచంపల్లి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చౌటుప్పల్ : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



మోత్కూరు : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మోటకొండూర్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు



వలిగొండ : వెల్వర్తిలో..



అడ్డగూడూరు : బతుకమ్మలతో చిన్నారులు



ఆలేరు పట్టణంలోని క్రాంతి నగర్‌లో..

ఉత్సవాలు, ఊరేగింపుల్లో డీజేలు వాడొద్దు

భూదాన్‌పోచంపల్లి : డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని.. ఉత్సవాలు, ఊరేగింపుల్లో డీజేలు వినియోగించొద్దని ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉన్నాయని చెప్పారు. అలాగే చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఊరేగింపుల్లో డిజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పోలీసు కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా పోలీసులకు సహకరించాలని కోరారు.

వలిగొండ : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజేల వాడకంపై నిషేధం విధించినట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. డీజేల వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని ప్రభుత్వ ఉత్తర్వులను అతిక్రమించి డీజేలను నిర్వహించిన వారిపై ఐదేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించనున్నట్లు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



భువనగరిరూరల్ : చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్ : మండలానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, శ్రీనివాస్, చిక్కుల వెంకటేశం, పక్కీరు కొండల్ రెడ్డి, నరాల వెంకటస్వామి, రాజు, కొండల్ పాల్గొన్నారు.

పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

భువనగిరి రూరల్: మండలంలోని తుక్కాపురం గ్రామ కాంగ్రెస్ నాయకుడు నల్లమాస రవి తండ్రి స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యానికి గురైన నమాత్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లంల జంగయ్య యాదవ్‌ను, మారగోని సత్యనారాయణ గౌడ్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ పాశం శివానంద్, ఎడ్ల శ్రీనివాస్, శ్రీనివాస్, ఏడుమేకల మహేష్ యాదవ్, చుక్క స్వామి, కానుకుంట్ల కొండల్, సుర్వంగ చందు, శంకర్ బాబు పాల్గొన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెంలోని శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిలుకల శివయాదవ్, ఉపాధ్యక్షుడిగా నారి మహేశ్, ప్రధానకార్యదర్శిగా ఎర్రగోని భాస్కర్, కార్యదర్శిగా కడెం రాజు, చిలుకల సంతోష్‌యాదవ్, చిలుకల చిన్న మల్లేశ్‌యాదవ్ ఎన్నికయ్యారు.

వలిగొండ : మండలకేంద్రంలోని గాంధీనగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా కొండపర్తి బాలాచారి, గౌరవ అధ్యక్షుడిగా గంజి నారాయణ ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ దశరథ, డాక్టర్ వెంకటేశం, నరసయ్య, సంతోష్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం : ప్రభుత్వ విప్ ఐలయ్య



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్: క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలో లా అండ్ ఆర్డర్ పోలీసులు, మీడియా, ట్రాఫిక్ పోలీసులు, యాదాద్రి దేవస్థానం అర్చకులు కలిసి నిర్వహిస్తున్న ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం అయన ప్రారంభించారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ఏసీపీ రమేష్, యాదగిరిగుట్ట పట్టణ సీఐ రమేష్, ట్రాఫిక్ సీఐ వై.కృష్ణ, రూరల్ సీఐ కొండల్ రావు, ఎస్‌పీఎఫ్ శేషగిరిరావు, ఎస్సై ఉదయ్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సమానత్వం కోసం పోరాడాలి

భువనగిరిటౌన్ : ఆర్థిక సమానత్వం కోసం ఐక్యంగా పోరాడాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నంపట్ల కృష్ణ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులఅర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ అట్రా చట్టాన్ని పకడ్బందీ అమలు చేయాలన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకుడు కె. నర్సింహ, దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్వంగ శివలింగం, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కిశోర్, రాంబాబు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి

భువనగిరి : పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, నాయకులు నర్ల నర్సింగ్‌రావు, చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరత, జగన్మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ఉమాశంకర్‌రావు, రత్నపురం బలరాం పాల్గొన్నారు. భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్కుల్లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జోనల్ నాయకులు అన్నం వీరారెడ్డి, నాగేశ్వర్‌రావు, నర్సింహ, మల్లేశం పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి ఎంపీడీఓ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీఓ దినాకర్, ర్యాకల శ్రీనివాస్, పాశం శివానంద్, మాజీ ఎంపీపీ నరాల నిర్మల, బీరుమల్లయ్య, ఎలిమినేటి కృష్ణారెడ్డి, కడమంచి ప్రభాకర్, పాండు పాల్గొన్నారు. భువనగిరి సబ్ జైలులో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు బుధవారం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.శంకర్, జైలు సూపిరెంటిండెంట్ జె.నెహ్రూ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ రాములు నాయక్, మాజీ సర్పంచ్ నగేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల వ్యాప్తంగా బుధవారం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్ర పటాలకు ఎంపీడీఓ రాజాత్రివిక్రమ్ పూలమాల వేసి నివాళులర్పించారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మొగుళ్లపల్లి సోమయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్న బోయిన రమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాజస్టిస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



భువనగిరి : గాంధీజీ, లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేస్తున్న నాయకులు



భువనగిరిటౌన్ : మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్



చౌటుప్పల్ : నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు, నాయకులు



మోత్కూరు : మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు



ఆలేరులో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుండాల : మండల కేంద్రంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసిల్దార్ జలకుమారి, ఎంపీడీఓ దేవిక, నాయకులు షర్ఫోద్దిన్, ఇమ్మడి దశరథ గుప్తా, నాగరాజు, బాలలింగం, ఐలయ్య, యాదయ్య, సతీష్, రమేష్, చంద్రశేఖర్, కిరణ్, శ్రీనివాస్, మల్లయ్య, సిరాజోద్దిన్, వెంకన్న పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ ప్రేమలత, దేవేదర్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేషం, బేతిరాములు, రాజేష్, చింతకింది మురళి, కుమార్, అంజన్‌కుమార్, ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు వెల్లంకి, రామన్నపేట, కక్కిరేణి, ఉత్తటూరు గ్రామాల్లో బుధవారం గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ లాల్‌బహదూర్, ఆర్యవైశ్యసంఘం నాయకుడు శివకోటి యాదగిరి, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, సీఐ వెంకటేశ్వర్లు, పి.మల్లయ్య, సీనియర్ అసిస్టెంట్‌లు గాలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బాలమల్లయ్య, కోళ్ల స్వామి, , నారసింహ, తాళ్లపల్లి సత్తిరెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, శివకోటి రాము, పబ్బు భిక్షం, వీరనేని నర్సింహారావు, కోళ్ల కిష్టయ్య, కిషన్, మేడి శ్రీనివాసులు, మల్లేశం పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా బుధవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, కమిషనర్ వెంకటేశ్వరనాయక్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, భోగ భానుమతివిష్ణు, దేవరాయ కుమార్, జల్లి నర్సింహ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, శశికళ, వెంకటేశ్, కుక్క కుమార్, అంకం పాండు, సీత సుధాకర్, శ్రీను, ఏజాస్, గణేశ్, నర్సింహ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి జయంతులను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహగౌడ్, బోయ దేవేందర్, ఎంఏ.ఖయ్యూం, బొబ్బిళ్ల మురళి, నల్ల నర్సింహ, బాలకృష్ణ, ఆవుల ఏసు, ఎండి.ఎజాస్‌పాష, లింగస్వామి పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి నివాళులర్పించారు. గాంధీపార్క్‌లోని విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, గాంధీగ్లోబల్ ఫ్యామిలీ, టీడీపీ కార్యాలయాల్లో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

సంస్థాన్ నారాయణపురం: మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నరిసింహారావు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంతి తదితరలున్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.

వలిగొండ : మండల కేంద్రంలో బుధవారం మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతులను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, గ్రంథాలయ ఇన్‌చార్జ్ పిట్టల ఆంజనేయులు, నాయకులు బడుగు సత్యనారాయణ, సంతోష్, గజ్జెల అమరేందర్, దంతూరి సతయ్య, కొండూరు భాస్కర్, గౌరిశెట్టి రంజిత్, హరిబాబు పాల్గొన్నారు.